రైతే దేశానికి భరోసా
వ్యవసాయమే ప్రగతికి దారి!

రైతు బలం... దేశం బలం

తెలుగు రాష్ట్రాల
రైతన్నల కోసం...
రైతన్నల గొంతుక

- సంపుటి : 01
- సంచిక : 01
- తేది : 14-08-2026 శుక్రవారం
- పేజీలు : 08

# ఆదిత్య

## వ్యవసాయ పత్రిక

( టీ మీడియా అనుబంధం )



వ్యవసాయ సాంకేతికత | సంటల సమాచారం | వాతావరణ సమాచారం | ప్రభుత్వ పథకాలు | పశుసంవర్ధకము | మార్కెట్ ధరలు

# సేంద్రియ ఎరువుగా గుర్రపుడెక్క!




**టి మీడియా, అగస్టు 14:**

అతివలు ఆర్థికంగా బలోపేతం కావాలి. ప్రతి ఇంటి నుంచి మహిళా పారిశ్రామికవేత్త రావాలి, మాతమ ప్రభుత్వం లక్ష్యం. ఇందులో భాగంగా ఆసక్తి ఉన్న నారీమణులకు సుర్తింది చాలికి ఆపసరమైన సహాయ, సహాకారాలు అందించి ప్రోత్సహిస్తోంది. కొత్తగా పరిశ్రమ మిర్మాటు, పర్యాటక పర్మాటు చేస్తే పర్ణరలకు అర్థిక సహకారం అందిస్తోంది. ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు రుణాలతో పాటు ఉచితంగా యూనిట్లు కూడా అందిస్తోంది.

- రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంత పరిధిలో 8,33,235 స్వయం సహాయక సంఘాలున్నాయి. వీటిలో 83,02,889 మంది సభ్యులున్నారు. గ్రామీణా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) అతివలక ఉంఫరి వీయం మహిలో పనర్థి ఘాతోవనయ పబూప్రవరం సివేంద ప్రాత్యపందుం్ర బ్రిగోప ప్రప్తరం లత్రవేపరుబ చేపీంర్రలను పనాచేజీ పురర్స్విదిద. లభ్రదే బ్దాష బార్యపాలప బేటుర్లే.వల వల్బరాలి

## ఎక్కడెక్కడంటే? :

అనపర్తి, తోలపూడి (బిక్కవోలు), సమిత్రగూడెం (నిడదవోలు), ద్వారపూడి (మండపేట), జేగురుపాడు (కడియం), కోలమూరు (రాజమహేంద్రవరం గ్రామీణం), నడుపల్లి (పెరవలి), లొల్ల (రాయవరం), పల్లంగి ఉండ్రాజవరం, కపిలేశ్వరపురం గ్రామ పంచాయతీల్లోని సంపద సృష్టి కేంద్రాల నిర్వహణ బాధ్యతలను ఎస్‌హెచ్‌జీ మహిళలకు అప్పగించారు.

## రుణాలు మంజూరు చేసి :

గుర్రపుడెక్క నుంచి సేంద్రియ ఎరువు తయారు చేసే ప్రక్రియపై ఎస్‌హెచ్‌జీ మహిళలకు ట్రైనింగ్ ఇచ్చారు. గుర్రపు డెక్కను చిన్న ముక్కలుగా కత్తిరించేందుకు అవసరమైన చాప్ కట్టర్స్ కొనుగోలుకు లోన్లు మంజూరు చేశారు. ఈ యంత్రాల ద్వారా శాస్త్రీయ విధానంలో సేంద్రియ ఎరువు తయారు చేస్తున్నారు.



# మెకానిక్ రంగం లో మొత్కారు మహిళలు

ప్రస్తుతం అనేక రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు. తమదైన ముద్ర వేస్తున్నారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగ మహిళలు నైపుణ్యాలు నేర్చుకుని ఆసక్తి ఉన్న రంగాల్లో రాణిస్తున్నారు.

## అరుణక్క 70 ఏళ్ల వయసులోనూ ఎంచక్కా



అందరూ అరుణక్కగా పిలిచే గల్లనియ్యరల్లి అరుణ 70 ఏళ్ల గడిచిన, ఎలక్ట్రికల్ స్టార్టర్లు, మోటార్లు, పురుగుమందు స్ప్రేయర్లు, గ్యాస్‌పాయ్యలు మరమ్మతులు చేయడంలో 40 ఏళ్ల పైగా అనుభవం గరు. తన్న ప్రతిభను గుర్తింలో సన్మానాలు అందుకున్నారు.

## 20 ఏళ్లకు పైగా అనుభవం



విద్యుత్తు మోటార్ల రివైండింగ్, స్టార్టర్ల మరమ్మతులు చేయడంలో పెద్ద మంగమ్మ ప్రతిభాశాలి. భర్త కృష్ణ మోటార్ల మెకానిక్ కావడంతో ఆయనకు తోడుగా ఉంటూ పనులెన్నో చేస్తున్నారు.

# తెలంగాణలో మఖానా సాగు

తెలంగాణలో వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడానికి రాష్ట్ర ప్రభుత్వం కొత్త రకం పంటల వైపు అడుగులు వేస్తోంది. అందులో భాగంగానే మఖానా సాగు ద్వారా రైతుల ఇంటి కాసుల పంట పండించాలని ప్లాన్ చేస్తోంది. ఈ విషయంపై హైదరాబాద్ సచివాలయంలో తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బీహార్ వ్యవసాయ శాఖ మంత్రి విజయకుమార్ సిన్హా ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పంటల మార్పు, సాంకేతికత పంచుకోవడంలో ఇద్దరూ వేతలు లోతుగా చర్చించారు. బీహార్‌లో విజయవంతంగా సాగు అవుతున్న మఖానా పద్ధతులను మన రాష్ట్రంలో కూడా అమలు చేయడానికి మన అధికారులు సిద్ధమయ్యారు. ఇప్పటికే బీహార్‌లో అత్యధికంగా పండుతున్న మఖానా సాగుపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ఆసక్తి చూపుతోంది. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం ఇచ్చే ఈ పంట గురించి క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయాలని మంత్రి తుమ్మల నిర్ణయించారు.



## సూపర్ ఫుడ్ గిరాకీ

ప్రస్తుత కాలంలో మఖానా సూపర్ ఫుడ్‌గా మంచి గుర్తింపు పొందింది. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ప్రోటీన్, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఇందులో పుష్కలంగా ఉంటాయి. కాల్షియం, మెగ్నీషియం ఉండటం వల్ల డయాబెటిస్ బాధితులు, బరువు తగ్గాలనుకునే వారు దీన్ని ఇష్టంగా తింటున్నారు. కేలరీలు, కొవ్వు శాతం చాలా తక్కువ ఉండటంతో మార్కెట్లో దీనికి విపరీతమైన డిమాండ్ ఉంది. విదేశాల్లో కూడా మఖానాకు గిరాకీ రోజురోజుకూ పెరుగుతోంది. బీహార్ మిథిలా ప్రాంతంలో దేశంలోనే 80 శాతం కంటే ఎక్కువ ఉత్పత్తి జరుగుతోంది. అక్కడ రైతులు రెండు రకాలుగా పంటను సాగు చేస్తున్నారు. ఒకటి సాంప్రదాయ చెరువు పద్ధతి, రెండోది ఆధునిక ఫీల్డ్ పద్ధతి. చెరువుల్లో సాగు చేస్తే మఖానాతో పాటు చేపల పెంపకం కూడా చేపట్టడం వల్ల రైతులకు అదనపు ఆదాయం అందుతోంది. కేవలం ఒక ఎకరా సాగులోనే కనీసం రూ.1.5 లక్షల వరకు నికర లాభం వస్తుందని అంచనా వేస్తున్నారు.

